క్లుప్తంగా

మహాలక్ష్మీ ఆలయం వార్షికోత్సవం



బోనాలతో వెళ్తున్న భక్తులు

తానూరు: మండలంలోని ఉమ్రి(కే) గ్రామంలో మహాలక్ష్మి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం బోనాలను నైవేద్యంగా సమర్పించారు. ఆనవాయితీ ప్రకారం డప్పు చప్పుళ్ల నడుమ బోనాలు ఎత్తుకొని ఆలయానికి వచ్చారు. అనంతరం దేవతామూర్తులకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులు తరలిరావడంతో ఆలయం వద్ద సందడి నెలకొంది.

గిరిజనుల కోసమే బీటీ రోడ్డు



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామారావ్

ముధోల్: గిరిజనుల కోసం మండలంలోని తరోడా పంచాయతీలోని సేవాలాల్‌తండాలో చేపట్టే బీటీ రోడ్డు పనులను వారంలో పూర్తి చేస్తామని ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్ అన్నారు. శుక్రవారం రూ.4.50 లక్షలతో సేవాలాల్‌తండా నుంచి భైంసా–బాసర ప్రధాన రోడ్డు వరకు చేపట్టిన బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. 23 ఏళ్లుగా తండాకు రోడ్డు లేక గిరిజనులు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అయేషా అఫ్రోజ్‌ఖాన్, బాసర జెడ్పీటీసీ రమేశ్, మాజీ జెడ్పీటీసీ లక్ష్మీనర్సాగౌడ్, సర్పంచ్ శ్వేత రవికిరణ్‌గౌడ్, ఎంపీటీసీ గంగాధర్, మాజీ సర్పంచ్ అరిఫొద్దీన్, రమేశ్, పోతన్న, సురేందర్‌రెడ్డి, ఎస్. పోతన్న, చిన్నన్న తదితరులు ఉన్నారు.

నేడు చెక్కుల పంపిణీ ..

మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు చేయనున్నట్లు బీజేపీ నాయకులు రమేశ్ తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల నాయకులు హాజరు కావాలని కోరారు.


వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన



ఆలయం వద్ద నారాయణరావు, నాయకులు

నర్సాపూర్(జి): మండలంలోని నందన్ గ్రామ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. గ్రామానికే చెందిన కూన చిన్నక్క–పోశెట్టి, కూన లక్ష్మి–గంగన్న దంపతులు ఆలయ నిర్మాణ దాతలుగా వ్యవహరించారు. ముధోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా శివాలయానికి తన వంతుగా రూ.రెండు లక్షలు అందజేశారు. గ్రామంలో రూ.ఐదు లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు ఉమ్మడి జిల్లా జెడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్ భూమిపూజ చేశారు. మాజీ ఎంపీపీ భోజారాం పటేల్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గడ్డం ఇంద్రకరణ్‌రెడ్డి, మోతీలాల్ పటేల్, నాకిడి రవి, సలీం, ఉమామహేశ్వర్ తదితరులున్నారు.

మరమ్మతులు చేపట్టరూ..



పైపులైన్‌కు లీకేజీ ఏర్పడి నిలిచిన నీరు

కుభీర్: మండలకేంద్రంలోని పాతబస్టాండ్ వద్ద రెండు నెలల కిందట భగీరథ పైప్‌లైన్‌కు లీకేజీ ఏర్పడినా.. ఇప్పటికీ మరమ్మతులు చేపట్టడం లేదు. దీంతో లీకేజీ నీటితో రోడ్డుపై బురద ఏర్పడి దుర్వాసన వస్తుందని కాలనీవాసులు పేర్కొంటున్నారు.

పేరుకుపోయిన చెత్త



పంచాయతీ వద్ద ట్రాక్టర్‌లో చెత్త

కుభీర్: మేజర్ గ్రామపంచాయతీ అయిన కుభీర్‌లో వారం రోజులుగా పారిశుధ్య కార్మికులు వేతనాల కోసం ధర్నా చేస్తున్నారు. వారు విధులు బహిష్కరించడంతో వీధుల్లో ఎక్కడికక్కడ చెత్తాచెదారం పేరుకుపోయింది. దోమలు వ్యాప్తి చెంది రోగాల బారిన పడుతున్నామని.. అధికారులు వెంటనే కార్మికులు విధుల్లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



లోకేశ్వరం: కన్కపూర్ బ్రహ్మేశ్వరాలయంలో ఎస్సై రాజు పూజలు



తానూరు: భోసి కాశీవిశ్వనాథ్ ఆలయంలో భక్తుల పూజలు



నిర్మల్ బుధవార్‌పేట్‌లో శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు

శంభో శంకర..!

మహాశివరాత్రి పండుగ నేపథ్యంలో శుక్రవారం జిల్లావ్యాప్తంగా ఆలయాల వద్ద భక్తుల సందడి నెలకొంది. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు వచ్చి ప్రదక్షిణలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శివాలయాల్లో వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. వేడుకలు తిలకించేందుకు సమీప ప్రాంతాల భక్తులు తరలివచ్చారు. ఖానాపూర్ మండలం దిలావార్‌పూర్ శ్రీరాజరాజేశ్వర ఆలయంతోపాటు దస్తురాబాద్ మండలంలో ఎమ్మెల్యే బొజ్జు, భైంసా మండలం మహాగాం ఆలయంలో ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్, మామడ మండలం బూరుగుపల్లి శివాలయంలో డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు పూజలు చేశారు. ఆలయాల వద్ద ఎస్సైలు, పోలీస్ కానిస్టేబుళ్లు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఖానాపూర్: మస్కాపూర్ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో తాళిబొట్లు చూపుతున్న అర్చకుడు



ముధోల్ పశుపతినాథ్ ఆలయంలో భక్తుల రద్దీ



భైంసాలోని ఓంకారేశ్వరాలయంలో..



లక్ష్మణచాంద: బాబాపూర్‌లో కోడెలతో భక్తులు



సారంగపూర్ మండలం ఆలూరులో స్వామివారు



దిలావర్‌పూర్: కదిలి పాపహరేశ్వరాలయంలో..



కడెం అంగడీశ్వర ఆలయ ప్రాంగణంలో..



నిర్మల్ ఓంకారేశ్వరాలయంలో..



కుభీర్ శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



కుంటాల: సూర్యాపూర్ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో భైంసా ఏపీపీ అరుణ, భక్తులు



భైంసారూరల్: మహాగాం శివాలయంలో ఎమ్మెల్యే రామారావుపటేల్, నాయకులు



దస్తురాబాద్: మున్యాల గోండుగూడ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు దంపతులు



మామడ: బూరుగుపల్లి శివాలయంలో డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు పూజలు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భైంసాటౌన్: పట్టణంలోని పలు ప్రాంతాల్లో శని వారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నేపథ్యంలో నిర్మల్‌రోడ్, రాహుల్‌నగర్, సంతోషిమాత నగర్, పిప్రికాలనీ, పులేనగర్, వినాయక్‌నగర్, రాజీవ్ నగర్, మోమినాంగల్లి, బస్టాండ్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు. వినియోగదారులు గమనించాలని సూచించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

లక్ష్మణచాంద: మండలంలోని పొట్టపెల్లి ఎస్సీ కాలనీలో ఉపాధిహామీ నిధులు రూ.ఐదు లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో రవి, నర్సయ్య, రమణ, వీడీసీ సభ్యులు అశోక్, గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

వాహనాల తనిఖీ

లోకేశ్వరం: అతివేగంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రాజు అన్నారు. శుక్రవారం మండలంలోని పంచగుడి వంతెన వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనాదారులు తమ వాహనాల ధ్రువపత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం కావద్దన్నారు. కారులో ప్రయాణించేవారు సీట్‌బెల్టు, ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని కోరారు. వారి వెంట ఏఎస్సై దిగంబర్, పలువురు సిబ్బంది ఉన్నారు.

జాతరలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



బాబాపూర్ ఆలయం వద్ద పరిశీలిస్తున్న సోన్ సీఐ నవీన్‌కుమార్, ఎస్సై, సిబ్బంది

లక్ష్మణచాంద: మహాశివరాత్రి వేడుకల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోన్ సీఐ నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని బాబాపూర్ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమానితులు కన్పిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని భక్తులకు సూచించారు. బంగారు అభరణాలను జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. జాగరణ వేళ ఆలయాల వద్ద ఉండే భక్తులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఇందులో ఎస్సై శ్రీకాంత్, ఆలయ కమిటీ చైర్మన్ సురేశ్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శిథిల వంతెనలతో ముప్పు

- ఇనుపచువ్వలు, గుంతలతో ప్రమాదకరంగా మారిన వైనం
- బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్న ప్రజలు
- మరమ్మతులు చేపట్టాలని వేడుకోలు
- పట్టించుకోని అధికారులు



శిథిలావస్థకు చేరిన రాజాపూర్-సూర్యాపూర్ వంతెన



రాజాపూర్ వంతెనపై ఏర్పడిన పగుళ్లు

కుంటాల: కుంటాల మండలంలోని ఆయా గ్రామాల్లో వాగులు, ఒర్రెలపై నిర్మించిన వంతెనలు ప్రమాదకరంగా మారాయి. ఏళ్ల కిందట నిర్మించినవి కావడంతో వంతెనలపై గుంతలు ఏర్పడ్డాయి.. ఇనుప చువ్వలు తేలాయి. దీంతో ఎప్పుడేం ప్రమాదం జరుగుతుందోనని ఆయా గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నారు. వంతెనలు నాసిరకంగా నిర్మించడంతో కొద్దిరోజులకే కూలిపోతున్నాయి. ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి వంతెనలకు మరమ్మతులు చేపట్టడంతోపాటు అవసరమైన చోట కొత్తవి నిర్మించాలని వాహనదారులు వేడుకుంటున్నారు.

ప్రమాదపుటంచున..

- కుంటాల మండలంలోని రాజాపూర్‌తండా నుంచి సూర్యాపూర్ గ్రామానికి వెళ్లే మార్గంలో 2017–18లో గ్రామీణ రహదారుల నిర్మాణం పథకం ద్వారా 1.6 కిలోమీటర్ మేర రూ.90 లక్షలతో మట్టిరోడ్డు నిర్మించారు. ఈ రెండు గ్రామాల మధ్య ఒర్రెపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. వంతెన పగుళ్లు తేలి, సైడ్ వాల్స్ కూలిపోయాయి.
- మండలంలోని లింబా(కే) – ఓలా గ్రామాల మధ్య వాగుపై వంతెన నిర్మించారు. ఈ వంతెన నిర్మాణంతో ఓలా, కుంటాల, సూర్యాపూర్ గ్రామాల ప్రజలు భైంసా వెళ్లేందుకు దూరభారం తగ్గి సమయం కలసి వస్తుంది. కానీ శిథిలావస్థకు చేరిన ఈ వంతెనపై ఇనుప చువ్వలు తేలి ప్రమాదకరంగా ఉన్నాయి.
- మండలంలోని ఓలా–సూర్యాపూర్, కొత్తవెంకూర్–పాత వెంకూర్, ఓలా–లింబా(బి), కుంటాల–అంబకంటి గ్రామాలకు వెళ్లే మార్గాల్లో లోతట్టు వంతెనలు ప్రమాదకరంగా ఉండడంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. రాజాపూర్, లింబా(కే), డొనెల్లి మార్గాల్లో వంతెనలు కూలిపోయే స్థితికి చేరుకున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.



పిల్లర్ల వద్ద ఇసుక తీయడంతో ఇటీవల కూలిన కల్లూర్- బూరుగుపల్లి వంతెన

నిండా నిర్లక్ష్యంతో కూలిన వంతెన

మండలంలోని కల్లూర్–పాతబూరుగుపల్లి గ్రామాల మధ్య 30 ఏళ్ల కిందట పొలాలకు వెళ్లేందుకు నిర్మించిన వంతెన వర్షాలు, వరదలకు కుంగిపోయింది. వంతెనపై నుంచే భారీ వాహనాలు రాకపోకలు సాగించినా అధికారులెవరూ పట్టించుకోలేదు. పిల్లర్లు బీటలు వారినా.. పిల్లర్ల వద్ద ఇసుక తీసివేసినా అధికారులు చూసీచూడనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దీంతో వంతెన కూలిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. మండలంలోని బూరుగుపల్లి(కే) గ్రామ రైతుల 49 ఎకరాలు శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో ముంపునకు గురైంది. మరో 65 మంది రైతులకు చెందిన 244 ఎకరాలు వంతెనకు అవతలి వైపు ఉన్నాయి. రైతుల సౌకర్యార్థం నిర్మించిన ఈ వంతెన కూలిపోవడంతో వారు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలోగా వంతెన నిర్మించాలని వారు కోరుతున్నారు.



ప్రమాదకరంగా లింబా(కే) వంతెన

త్వరగా నిర్మించాలి



పొలాలకు వెళ్లేందుకు నిర్మించిన వంతెన పై నుంచి భారీ వాహనాలు వెళ్లడంతో కుంగి కూలిపోయింది. దీంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. వర్షాకాలంలోగా వంతెన నిర్మిస్తేనే మేలు జరుగుతుంది.

– సంబాజీ పటేల్, బూరుగుపల్లి(కే)

భయమేస్తుంది..



రాజాపూర్ వంతెన శిథిలావస్థకు చేరింది. వంతెనపై పగుళ్లు ఏర్పడ్డాయి. దీనిపై నుంచి రాకపోకలు సాగించాలంటే భయమేస్తోంది. అధికారులు స్పందించి వెంటనే వంతెన సమస్య పరిష్కరించాలి.

– యువరాజ్, రాజాపూర్ తండా

ప్రతిపాదనలు పంపాం

శిథిలావస్థకు చేరిన మండలంలోని రాజాపూర్ వంతెనను ఇటీవల పరిశీలించాం. ఆయా గ్రామాల వద్ద ప్రమాదకరంగా ఉన్న వంతెనల వివరాలు సేకరించాం. మరమ్మతుల కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరవగానే పనులు చేపడుతాం. పలు చోట్ల ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తాం.

– రఘువంశీ, పీఆర్ ఏఈ

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి



ఖానాపూర్‌లో సన్మానం పొందిన మహిళలతో ఎమ్మెల్యే బొజ్జు

ఖానాపూర్: మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. జిల్లాకు మహిళా ఎస్పీ ఉండటం గర్వకారణమన్నారు. ఒక సాధారణ మహిళ సీతక్క నేడు మంత్రిగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. అంతకుముందు పలువురు మహిళలను శాలువాలతో సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్, మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, వైస్ చైర్మన్ కావలి సంతోశ్, దయానంద్, రమేశ్, షబ్బీర్‌పాషా, అంగన్‌వాడీ టీచర్, ఆశవర్కర్లు, సిబ్బంది ఉన్నారు.

నిర్మల్: సారంగపూర్ మండలంలోని జామ్ గ్రామంలోని సాంఘీక సంక్షేమశాఖ బాలికల గురుకులం, కస్తూరిబాల్లో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులను, గురుకులం ప్రిన్సిపాల్ రమాకల్యాణి, కేజీబీవీ ప్రత్యేకాధికారి అన్నపూర్ణను సత్కరించారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుళ్లు విజయలక్ష్మి, సంతోషిని శాలువాతో సన్మానించి జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో ఎస్సై హన్మాండ్లు, ఏఎస్సైలు మాన్‌సింగ్, దేవేందర్‌గౌడ్, కానిస్టేబుళ్లు మహేందర్, సురేందర్ ఉన్నారు.

కడెం: మండలంలోని చిన్నబెల్లాల్‌లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మల్లేశ్ మహిళలకు శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు. భూషణ్, తదితరులు ఉన్నారు.



కడెం: చిన్నబెల్లాల్‌లో స్వీట్లు పంచుతున్న మల్లేశ్



నర్సాపూర్(జి) పోలీస్‌స్టేషన్‌లో..



నిర్మల్‌రూరల్: సన్మానిస్తున్న ఎంపీపీ రామేశ్వర్

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మహిళా ప్రజాప్రతినిధులు, మహిళా సిబ్బందిని ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం స్త్రీలను గౌరవించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో గజానంద్, ఎంపీటీసీ రాజవ్వ, సిబ్బంది కృష్ణకుమార్ తదితరులు ఉన్నారు.

సన్మానం

నిర్మల్‌టౌన్: హజ్ సొసైటీ సభ్యుడిగా నియమితులైన ఇలియాస్ అహ్మద్ కస్మిని ఖాదిముల్ హుజ్జాజ్ హజ్ జిల్లా కమిటీ సభ్యులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. శైక్ హయత్, అబ్దుల్ రహమాన్, మతిన్, కలీం, అల్తాఫ్, ఫేరోస్‌ఖాన్, ఇంతియాజ్ ఉన్నారు.